# రాయల్ పోస్ట్

సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



rculated to Hyderabad, Ranga Reddy, Yadadri Bhuvanagiri, Medchal, Warangal, Suryapet, Manchirial, Nalgonda, Nizambad, Jangaon

ప్రచురణ : హైదరాబాద్ | శనివారం,డిసెంబర్20,2025 | సంపుటి : 15 | సంచిక : 233 | పేజీలు : 8 | వెల : 2 రూ


## ప్రజావాణికి స్పందన లేదని

# విపక్షాలు దుష్ప్రచారం

- బేగంపేట ప్రజాభవన్‌లో రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవం
- ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న మల్లు భట్టి విక్రమార్క
- ప్రజావాణి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించాం
- ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లలో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించాం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,డిసెంబర్19**

రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బేగంపేటలోని ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజావాణి ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లలో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడించారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన బీఆర్ఎస్ ఎన్ని విమర్శలు చేసినా తాము మరింత ముందుకు వెళతామని ఆయన అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు



ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణిని విజయవంతం చేసిన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. చాలామంది ఎన్నో దుష్ప్రచారాలు చేసిన ప్రజా సమస్యలను పరిష్కరిస్తాము అని ఆయన భరోసా ఇవ్వడం జరిగింది. ఉప ముఖ్యమంత్రి అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ ఎన్ని విమర్శలు చేసినా మా ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు. ఎంతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేసి ప్రజల అభిమానాన్ని పొందుకుంటాము. చివరిగా ప్రజావాణిని విజయవంతం చేసిన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు.

## బంగ్లాదేశ్‌లో

# మరోసారి హింస

### - అదుపు తప్పుతున్న పరిస్థితులు...

### తమ పౌరులకు అలర్ట్ జారీ చేసిన అమెరికా

**డిసెంబర్19,**



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాడికల్ సంస్థ ఇంక్విలాబ్ మంచ్ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతితో దేశవ్యాప్తంగా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రిటన్ తమ దేశ పౌరులకు కీలక హెచ్చరికలు జారీ చేశాయి. అప్రమత్తంగా ఉండాలని, పెద్ద సభలు, ప్రదర్శనలకు దూరంగా ఉండాలని సూచించాయి. తీవ్ర గాయాలతో సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హాదీ, ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి శుక్రవారం కన్నుమూశాడు. ఈ విషయాన్ని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ గురువారం రాత్రి అధికారికంగా ధృవీకరించారు. హాదీ మృతదేహం శుక్రవారం సాయంత్రం ఢాకాకు చేరుకోనుందని, శనివారం జాతీయ పార్లమెంట్ భవనం ముందు అంత్యక్రియల ప్రార్థనలు జరిగే అవకాశం ఉందని ఢాకాలోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఈ కారణంగా దేశవ్యాప్తంగా భారీ నిరసనలు, ప్రదర్శనలు జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. శాంతియుతంగా తలపెట్టిన కార్యక్రమాలు కూడా హింసాత్మకంగా మారవచ్చని, కాబట్టి అమెరికా పౌరులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరింది. బ్రిటన్ విదేశాంగ కార్యాలయం కూడా తమ పౌరులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు ఎక్కువగా నమోదవుతున్న చిట్టగాంగ్ కొండ ప్రాంతాలకు వెళ్లవద్దని స్పష్టం చేసింది. అటు, హాదీ మృతికి సంతాపంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం (డిసెంబర్ 20) జాతీయ సంతాప దినంగా ప్రకటించింది. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని నివేదికలు వస్తున్నాయి.

## విభేదాలను పక్కన పెట్టి

# కలిసికట్టుగా పనిచేయాలి

### కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

- 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్
- ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందన్న కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్19,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు.

# 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన 40 మంది మావోలు
- లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి నేతలు
- ఆపరేషన్ కగార్, కీలక నేతల మృతితో బలహీనపడిన పార్టీ
- మధ్యాహ్నం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించనున్న పోలీసులు



**హైదరాబాద్,డిసెంబర్19,**

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 40 మంది మావోయిస్టులు ఈరోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి కీలక నేతలతో పాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించేందుకు డీజీపీ శివధర్ రెడ్డి ఇవాళ మధ్యాహ్నం 2:30 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు.

## ఆస్ట్రేలియాలో కాల్పులతో హైదరాబాద్‌కు

# సంబంధం లేదు

- సాజిద్ అక్రమ్ హైదరాబాదీయే కానీ ఉగ్ర ఘటనతో నగరానికి సంబంధం లేదన్న శివధర్ రెడ్డి
- 1998లో ఉన్నతవిద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడే స్థిరపడినట్లు వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్19,**




ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్‌లో కాల్పులకు పాల్పడిన సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడే అయినప్పటికీ, ఆ ఉగ్ర ఘటనతో హైదరాబాద్‌కు సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆస్ట్రేలియాలో యూదులపై కాల్పులు జరిపిన వారిలో సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్ మూలాలు ఉన్నట్లు బయటపడింది. పాతబస్తీకి చెందిన అతడు 1998లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆస్ట్రేలియా వెళ్లి, అక్కడే యూరోపియన్ మూలాలున్న వెనెరా గ్రాసో అనే మహిళను వివాహం చేసుకొని స్థిరపడ్డాడు.

## యువత భవిష్యత్తుపై

# జగన్‌కు ఎందుకంత ద్వేషం?

- ఏపీలో లక్ష ఉద్యోగాలను వైసీపీ అడ్డుకుంటోందని లోకేశ్ ఆరోపణ
- టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలపై పిల్స్ వేస్తున్నారని విమర్శ
- యువత భవిష్యత్తుపై జగన్‌కు ద్వేషం ఎందుకని సూటి ప్రశ్న

**అమరావతి,డిసెంబర్19**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు రాకుండా వైసీపీ కుట్ర చేస్తోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను ఉద్దేశించి ఆయన సోషల్ మీడియా వేదికగా ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో లక్షకు పైగా ఉద్యోగాలను సృష్టించే పలు ప్రతిష్ఠాత్మక సంస్థల ప్రాజెక్టులకు వైసీపీ పిల్స్ (ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు) వేస్తూ అడ్డుపడుతోందని మండిపడ్డారు.

## విజయవాడ-విశాఖ ఎయిరిండియా

# విమానం రద్దు

- టేకాఫ్‌కు ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్
- ప్రయాణికుల భద్రత దృష్ట్యా సర్వీసును నిలిపివేసినట్లు ప్రకటన



విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాన్ని చివరి నిమిషంలో రద్దు చేశారు. టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.

# ప్రభాకర్‌రావుకు మరో షాక్

### ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు

**హైదరాబాద్,డిసెంబర్19,**



అనధికార ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ టి. ప్రభాకర్ రావు సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు కస్టడీ పొడిగించారు. సిట్ దర్యాప్తు కోసం ప్రభాకర్ రావు కస్టడీని సుప్రీంకోర్టు పొడిగించింది. ఈనెల 25 వరకు ప్రభాకర్ రావు కస్టడీ పొడిగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇంటి నుంచి ఆహారం, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు అనుమతించింది. విచారణను జనవరి 16కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శనివారం,డిసెంబర్20,2025

## శాంక్టమ్ హెూమ్స్ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు

# కఠిన చర్యలు తీసుకోవాలి

**- చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి**

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



రాయల్ పోస్ట్ న్యూస్ , శంకర్ పల్లిబీ డిసెంబర్ 19.

శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో శాంక్టమ్ అపార్ట్మెంట్స్ హెూమ్స్ వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి కార్మికులతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో శాంక్టమ్ హెూమ్స్ కార్మికుల రక్షణ కోసం హెల్మెట్స్, సేఫ్టీ బెల్ట్, ఇతర పరికరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదం జరిగిందా ప్రమాదం ఎలా జరిగింది అనే విషయంలో కార్మిక శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి శాంక్టమ్ హెూమ్స్ యాజమాన్యంపై కార్మిక చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకొని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు. అలాగే అపార్ట్మెంట్స్ యాజమాన్యం చనిపోయిన కార్మికుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. శంకర్ పల్లి, మోకిలా పరిధి లోని అపార్ట్మెంట్స్ విల్లాస్ యాజమాన్యాలు 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టానికి విరుద్ధంగా కార్మికులతో పని చేయిస్తూ వారికి ఎలాంటి భద్రత లేదని అన్నారు మోకిల, శంకర్ పల్లి పరిధిలో అనేక ప్రమాదాలు జరిగిన కార్మిక శాఖ అధికారులకు, ప్రభుత్వాధికారులకు చీమకుట్టినట్లయిన లేకపోవడం శోచనీయమన్నారు. వెంటనే కార్మిక శాఖ అధికారుల స్పందించి శాంక్టమ్ హెూమ్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శంకర్ పల్లి మండల కన్వీనర్ బోడ మల్లేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి డంపింగ్ యార్డులో మెడికల్ వేస్ట్ పడేస్తున్న ఆసుపత్రులకు నోటీసులు..



రాయల్ పోస్ట్ న్యూస్, శంకర్ పల్లిబీ డిసెంబర్ 19

శంకర్ పల్లి పట్టణంలోని ఆసుపత్రులకు, ల్యాబ్ల వారికి స్థానిక మున్సిపల్ అధికారులు శుక్రవారం షోకాజ్ నోటీసులు అందజేశారు. ల్యాబ్లు, ఆసుపత్రుల మెడికల్ వేస్ట్ శంకర్ పల్లి డంపింగ్ యార్డ్ లో పడవేస్తున్నారని అధికారులు తెలిపారు. ల్యాబ్ ఆసుపత్రుల వేస్టులను సంబంధిత బయో మెడికల్ ఏజెన్సీల వారికి అందజేయకుండా డంపింగ్ యార్డులో పారవేస్తున్నారని చెప్పారు. అందుకోసం శుక్రవారం పట్టణంలోని అన్ని ఆసుపత్రుల వారికి, క్లినిక్ ల్యాబ్ల వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీలో అసంపూర్తి పనులకు పూర్తి బిల్లులు తీసుకున్నారు..



**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్ రత్నం..**

రాయల్ పోస్ట్ న్యూస్ శంకర్ పల్లిబీ డిసెంబర్ 19.

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపాలిటీ ఆదాయానికి స్థానిక నాయకులు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గండి కొడుతున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆరోపించారు. శుక్రవారం శంకర్ పల్లి మునిసిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె ఎస్ రత్నం మాట్లాడుతూ మునిసిపాలిటీ ఆదాయంతో ఎమ్మెల్యే తన డ్రైవర్లకు జీతాలు ఇస్తున్నారని, అలాగే తమ వాహనాల్లో డీజిల్ కొట్టించుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు అసంపూర్తిగా చేసి, పూర్తి బిల్లులు తీసుకున్న ఘనత గత ప్రభుత్వ నాయకులకు చెల్లుతుందన్నారు. ఫతేపురం వంతెన నుంచి తీగల వాగు వరకు నీటి పనులు, శంకర్ పల్లి రైల్వే స్టేషన్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ పనులు పూర్తి చేసినట్లుగా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో వీటన్నిటికీ సమాధానం చెప్పాలని, పూర్తి చేసిన పనులు చూపించాలని మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎల్. ప్రభాకర్ రెడ్డి, కె. ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దయాకర్ రెడ్డి, శంకర్ పల్లి ఏఎంసి మాజీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, నాయకులు అనిశెట్టి సురేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండాల సర్పంచ్ ఉప సర్పంచ్ కు టెంపుల్ సిటీ ఆధ్వర్యంలో సన్మానం..




రాయల్ పోస్ట్ న్యూస్ గుండాల డిసెంబర్ 19/

గుండాల మండల కేంద్రంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య భార్గవి దంపతులు ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ కు టెంపుల్ సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టెంపుల్ సిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పరిపాలన సాగించి మండలంలో నే ఆదర్శ గ్రామంగా గుండాల మండల కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కోరారు ఇందులో భాగంగా సభ్యులందరూ సన్మాన కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గిరికాతుల శ్రీనివాస్ ఆవుల సురేందర్ ఆవుల శ్రీనివాస్ వన్ ఆవుల శ్రీనివాస్ టు సూదగాని బాలకృష్ణ ఉమేష్ బిక్షపతి బొల్లం శ్రీహరి రామచంద్రు సాయి తేజ ఆవుల శివకుమార్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలలో పాల్గొనే విద్యార్థులు విద్యాపరంగా మెరుగ్గా రాణిస్తారు



**- క్రీడలు ఆరోగ్యకరమైన మరియు చైతన్యవంతమైన సమాజానికి మూలస్తంభం**

**- క్రీడలను ప్రోత్సహించడంలో పాఠశాలలు భారీ పాత్ర పోషించాలి**

**- భారత బాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ విజేత, పద్మ భూషణ్ సైనా నెహ్వాల్**

రాయల్ పోస్ట్ న్యూస్ హైదరాబాద్, డిసెంబర్ 19:

క్రీడలు ఆరోగ్యకరమైన మరియు చైతన్యవంతమైన సమాజానికి మూలస్తంభం అని, అవి శరీరాన్ని మాత్రమే కాకుండా మెదడును కూడా అభివృద్ధి చేయడంలో, జీవిత నైపుణ్యాలను పెంపొందించడంలో, ఐక్యత మరియు నాయకత్వానికి వేదికలను అందించడంలో సహాయపడతాయని, క్రీడలలో పాల్గొనే విద్యార్థులు విద్యాపరంగా మెరుగ్గా రాణిస్తారని భారత బాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ విజేత, పద్మ భూషణ్ సైనా నెహ్వాల్ తెలిపారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్ లో జరిగిన డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీల ముగింపుఉత్సవాలలో సైనా నెహ్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి డా. అనిల్ కుమార్ డిఆర్ఎస్ఐఎస్ చైర్మన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్ లు అంజనీ కుమార్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, గర్వ అగర్వాల్, స్పోర్ట్స్ చీఫ్ కోచ్ డా. మురమళ్ళ భారత్ కుమార్, అడ్మిన్ హెడ్ వినోద రంజన్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, హెడ్ ఆఫ్ బోర్డింగ్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్కూల్ క్యాంపస్ లో కొత్తగా ఏర్పాటు చేసిన బాడ్మింటన్ కోర్ట్ ఆమె ప్రారంభించి విద్యార్థులతో బాడ్మింటన్ ఆడారు. అనంతరం క్రీడా పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ట్రోఫీలు, కప్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా సైనా నెహ్వాల్ మాట్లాడుతూ పాఠశాల స్పోర్ట్స్ డే కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తారని, ఇది విద్యార్థులకు వారి ప్రతిభ, పోటీ స్ఫూర్తి మరియు ఐక్యతను ప్రదర్శించడానికి ఇచ్చే గొప్ప అవకాశం అని, ప్రతి విద్యార్థి, కోచ్ మరియు ముఖ్యంగా క్రీడా కెప్టెన్ యొక్క సహకారాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. విద్యతోపాటు క్రీడలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అని, అవి వ్యక్తిత్వాన్ని రూపొందించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, క్రమశిక్షణ మరియు జట్టుకృషి యొక్క విలువలను బోధించడం చేస్తాయన్నారు. పిల్లలలో క్రీడలు మరియు ఆటలను ప్రోత్సహించడంలో పాఠశాలలు భారీ పాత్ర పోషించాలని, పాఠశాలలు తమ రోజువారీ షెడ్యూల్లో క్రీడలను చేర్చి, క్రమం తప్పకుండా క్రీడా పోటీలు, టోర్నమెంట్లు నిర్వహించాలని సైనా నెహ్వాల్ కోరారు. డా. అనిల్ కుమార్ మాట్లాడుతూ డిఆర్ఎస్ఐఎస్ యాజమాన్యం క్రీడల ప్రాముఖ్యత గుర్తించి క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించి క్రికెట్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్ వంటి ప్రతి క్రీడలలో విద్యార్థులకు పాల్గొనేలాచేసి దేశీయ, అంతర్జాతీయ పోటీలకు పంపడం అభినందనీయం అని అన్నారు. దయానంద్ అగర్వాల్ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయస్సులోనే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడానికి, వారి ప్రతిభను సూచించడానికి ఏ క్రీడా రంగంలోనైనా శిక్షణ పొందేలా డిఆర్ఎస్ఐఎస్ యాజమాన్యం అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించిందని, ప్రతి క్రీడ మనకు జట్టుకృషి, సమయ నిర్వహణ, నాయకత్వం, విజయం మరియు వైఫల్యాన్ని నిర్వహించడం వంటి విలువైన జీవిత పాఠాలను నేర్పుతుందని, చిన్న చిన్న నిరంతర ప్రయత్నాలే అద్భుతమైన విజయాలకు దారితీస్తాయని. ఈ ప్రక్రియకు కట్టుబడి ఉండి, మీ మార్గంలో స్థిరంగా కొనసాగాలని, అప్పుడు విజయం మీకు అనివార్యమైన బహుమతిగా లభిస్తుందని అన్నారు.




## గొంగిడి దంపతుల సమక్షంలో

# టిఆర్ఎస్‌లో చేరికలు



రాజాపేట, డిసెంబర్ 19, రాయల్ పోస్ట్ న్యూస్/

రాజపేట మండలం నర్సాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో గొంగిడి సునీత మహేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నాగర్తి గోపి, యెమ్మ భాస్కర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



## ఇగ్నో ప్రాంతీయ కేంద్రం హైదరాబాద్
# అడ్మిషన్ల ప్రకటన..




రాయల్ పోస్ట్ న్యూస్ హైద్రాబాద్ డిసెంబర్ 19/

19/12/2026 ఇందిరాగాంధీ సార్వత్రిక జాతీయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ కేంద్రం హైదరాబాద్. 2026 సంవత్సరం జనవరి అడ్మిషన్ల వివిధ రకాల ప్రోగ్రామ్లలో చేరడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సంచాలకులు రాజు బోల్ల గారు ప్రకటనలో పేర్కొన్నారు.
అందుబాటులో ఉన్న ప్రోగ్రాములు "సర్టిఫికెట్స్ "డిప్లమా "పీజీ డిప్లమా "డిగ్రీ పీజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్స్ ముఖ్యమైనవి.
దరఖాస్తు చివరి తేదీ జనవరి 31. 20 26 అడ్మిషన్ ఇగ్నో వెబ్సైట్లో వెళ్లి అడ్మిషన్ చేసుకోవాలి అని పేర్కొన్నారు .అధికారిక వెబ్సైట్ డబ్ల్యూ డబ్ల్యూ%అస్త్రఅశీబ.ఖఎ.అఅ.
%సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
9492451812-04023117550..
ఇగ్నో స్టడీ సెంటర్01156 కాకతీయ డిగ్రీ పీజీ కాలేజ్, నల్గొండ ప్రాంతీయ కోఆర్డినేటర్ పి శ్రీనివాస్. ..9985525003,

# వేర్వేరు పార్టీల నుంచి సర్పంచులుగా ఎన్నికైన అన్నచెల్లెళ్లు



(రాయల్ పోస్ట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన అన్నచెల్లెళ్లు సర్పంచులుగా ఎన్నికై అరుదైన ఘనత సాధించారు.మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామం నుంచి చేపంగి ప్రవీణ్ (కాంగ్రెస్ మద్దతు) సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆయన సోదరి జెన్నపల్లి పద్మ మాణిక్యమ్మగూడ గ్రామంలో (బీఆర్ఎస్ మద్దతు) సర్పంచ్‌గా గెలుపొందారు.పార్టీలు వేరైనా,అన్నచెల్లెళ్లు ఇద్దరూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.రాజకీయ భేదాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు

# సకాలంలో విధులకు హాజరుకాని వైద్యాధికారి




**- రాజాపేట..... వైద్యాధికారి రాక ఖాళీగా ఉన్న కుర్చీ.**
**- కలెక్టర్ స్పందించాలని పలువురి డిమాండ్.....**

రాజాపేట, డిసెంబర్ 19, రాయల్ పోస్ట్ న్యూస్

రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి సకాలంలో విధులకు హాజరు కావడంలేదని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు కూడా సదర్ డాక్టర్ రాకపోవడంతో పేషెంట్లు నిరీక్షించి ప్రైవేటు ఆసుపత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. డాక్టర్ తో పాటు ఆస్పత్రిలోని మరికొందరు సిబ్బంది కూడా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని పేషెంట్లు ఆరోపించారు. ఈ విషయంపై డాక్టర్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు.

# కేటీఆర్‌ను చూస్తే జాలేస్తుంది

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే**
**- డీసీసీ అధ్యక్షుడు శ్రీ బీర్ల అయిలయ్య...**

రాయల్ పోస్ట్ న్యూస్ హైద్రాబాద్ డిసెంబర్ 19/

4హైదరాబాద్ లోని సీఎల్పీ లో శుక్రవారం రోజు జరిగిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా ఆయన విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాల పేరు జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుందన్నారు.అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయి.ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్నట్లుంది..కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నాడు..పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే కేటీఆర్ మానసిక స్థితి పైన డౌట్ వస్తుంది..రాష్ట్ర వ్యాప్తంగా 12703 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 8,335 సర్పంచ్ లను గెలుచుకుంది..బీఆర్ఎస్ , బీజేపీ కలిపి 4,221 సర్పంచ్ లు గెలుచుకున్నారు..అంటే కాంగ్రెస్ పార్టీ కి 66 శాతం సీట్లు వచ్చాయి...కేటీఆర్ విజయోవత్సవ సభ నిర్వహించిన యాదాద్రి జిల్లాలో మొత్తం 480 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 290 చోట్ల విజయం సాధించారు..బీఆర్ఎస్ సర్పంచ్ లు 165 మంది, బీజేపీ వాళ్లు 13 మంది గెలిచారు..దాదాపు గా 60 శాతం సీట్లు కాంగ్రెస్ పార్టీ సాధించింది.. మరీ కేటీఆర్ ఎందుకు విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు ఎందుకు నిర్వహించినట్లు..?..ఆడో ఇడో గెలిచిన సర్పంచ్ లను కాపాడుకోవడం కోసం కేటీఆర్ తాపత్రయ పడుతున్నాడు..గ్రామాల్లో స్థానిక సమీకరణాల వల్ల కొన్ని చోట్ల బీఆర్ఎస్ వాళ్ల ను గెలిపించారు..కేసీఆర్ ఫామ్ హౌస్ నిద్ర, కేటీఆర్ గెస్ట్ హౌస్ పాలిటిక్స్ చూసిన తర్వాత ఆ సర్పంచ్ లు కూడా బీఆర్ఎస్ లో మిగలరు.. అందుకే కేటీఆర్ హడావుడి సభలు నిర్వహించి వాళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడు..దౌర్జన్యం చేసి గెలిచారని కాంగ్రెస్ పైన కేటీఆర్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు..పోలీసులతో కలిసి బెదిరించారని అనవసరమైన ఆరోపణలు చేస్తున్నాడు.. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దిగి దౌర్జన్యాలు చేస్తే బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ లు ఎలా గెలిచారు..?..మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహారించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచే వాళ్లా..?..పదేళ్లలో ప్రతిపక్షాల తరుపున గెలిచిన ఏ ఒక్కరిని పార్టీలో ఉండనివ్వకుండా ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు.. 2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు చేసింది.. అయినా అప్పుడు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడ్డారు..అధికారం పోయాక కేటీఆర్ సన్నాయి నొక్కులు




నొక్కుతున్నాడు..సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా జరిగాయి.. చిన్న చిన్న ఘటనలు తప్పితే ఎక్కడా ఒక పెద్ద ఘర్షణ జరగలేదు.. కేటీఆర్ మాత్రం నోటీకొచ్చిన ఆరోపణలు చేసి శునకానందం పొందుతున్నాడు.యాదాద్రి జిల్లాలో అంత అభివృద్ధి చేస్తే ఆలేరు, మునుగోడు, భువనగిరి లో ఎందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా జనం ఓడించారు..? కేటీఆర్ పిచ్చి మాటలు వినడానికి తెలంగాణ ప్రజలు తెలివి తక్కువ వాళ్లు కాదు..కేటీఆర్.. నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ ఇక లేదు.. నీ పార్టీ పని ఖతం..బీఆర్ఎస్ పడవకు కవిత పెద్ద బొక్క పెట్టింది.. అది నడి సముద్రం మునిగిపోయే నావ లాంటిది.. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కేటీఆర్ కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు..అప్పటి వరకు పార్టీ లో నీ పోస్టు ఉంటుందో ఊడుతుందో చూసుకో..కవిత ఒక వైపు, హరీష్ రావు మరో వైపు నీ పార్టీకి గుండు కొట్టే పనిలో ఉన్నారు..ముందు పార్టీని కాపాడుకో..ఆ తర్వాత నువ్వు మిగిలితే చూద్దాం..రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ దే విజయం.అసెంబ్లీలో గెలిచాం.పార్లమెంటులో బీఆర్ఎస్ ను జీరో చేశాం..కంటోన్మెంట్ లో మూడో స్థానానికి నెట్టాం.. జూబ్లీహిల్స్ లో 25 వేల మెజార్టీతో గెలిచాం.. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చేశాం.ఇప్పటికే నిరూపించాం.. భవిష్యత్తులో ఎప్పుడైనా సవాల్ చేసి విజయం సాధిస్తాం

# సొంత గ్రామంలో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఉమేష్ ఎక్కలదేవి






రాజాపేట, డిసెంబర్ 19, రాయల్ పోస్ట్

తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే కార్యక్రమానికి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి శ్రీకారం చుట్టారు. హంస హోమియోపతి మెడికల్ కాలజ్, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం రాజపేట గ్రామంలో జరిగిన మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది . ఈ కార్యక్రమానికి ఎండి డాక్టర్ ఉమేష్ ఎక్కలదేవి పాల్గొని వివిధ రకాల వ్యాధులకు చెందిన 500 మంది రోగులకు ఉచితంగా సలహాలు, హోమియో మందుల పంపిణీ, రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేశారు. ప్రత్యేక వైద్య నిపుణుల బృందం చే పరీక్షలు నిర్వహించారు. రెండు రోజులుగా వైద్య విద్యార్థులచే ఇంటింటి సర్వే నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, గుర్రం నరసింహులు, ఎర్రగోకుల నాగార్జున, శంకర్, సంపత్ పలువురు పెద్దలు పాల్గొన్నారు. రాజపేటలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు చెప్పారు. డా. శ్రీనివాస్ బాబు, డా. మస్తాన్ వాలీ, డా. నిరీక్షణ, డా. సరిత, డా. శ్వేతల, 100 కు పైగా పిజి విద్యార్థులు, ఇంటర్న్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు సేవలు అందించారు. రాజపేట గ్రామానికి చెందిన డా. ఉమేష్ ఎక్కలదేవి, తన మిత్రుడు ఉప్పల రమేష్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంప్ సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి



**- గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి**

గజ్వేల్ రాయల్ పోస్ట్ న్యూస్//

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి అశోక్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కోమటి బండ గ్రామ సర్పంచ్ తూమ్ అమరేందర్ పటేల్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు మండలంలోని ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా పనిచేస్తామని తెలిపారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తారని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, సీఎం సహకారంతో గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయించుకుని పనులు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు పాల్గొన్నారు. అంతకుముందు సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్దిరెడ్డి అశోక్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శనివారం,డిసెంబర్20,2025

# నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన అందెలా

**- కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ఆశీస్సులతో....చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం - శ్రీరాములు అందెల**

(రాయల్ పోస్ట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 19:)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తమ వార్డు మెంబర్లతో కలిసి మండల అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మరియు పాలకవర్గాన్ని శ్రీరాములు ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు గారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆశీస్సులతో అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని చిట్టచివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గానుగుపేట అంజమ్మ, ఆకులమైలారం సర్పంచ్ ఏ నరేష్, బేగంపేట్ సర్పంచ్ జాపాల పూజా హరిబాబు, దాసర్లపల్లి సర్పంచ్ టేకుమట్ల బాలరాజు, ఆకులమైలారం ఉప సర్పంచ్ అచ్చన్న సురేష్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మల్ల గూడెం ఉపసర్పంచిని సత్కరించిన కేటీఆర్



రాజాపేట డిసెంబర్ 19 రాయల్ పోస్ట్ న్యూస్

రాజాపేట మండలం మొల్లగూడెం గ్రామ ఉపసర్పంచి రెడ్డబోయిన కవిత రాజు ను టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ప్రత్యేక మెమొంటో అందజేసి సత్కరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి, ఉపసర్పంచి ప్రజాప్రతినిధులను ప్రత్యేక సమావేశంలో కేటీఆర్ సత్కరించిన సందర్భంగా కవితను కూడా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్యగౌడ్, మొల్ల గూడెం గ్రామ సర్పంచి జెన్నపల్లి బాలరాజు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తదితరులున్నారు.

# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**- జాన్ జాహంగీర్**
**- ఎన్ సీ సీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు**

రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి డిసెంబర్ 19/

తెలంగాణ రాష్ట్రంలోని క్రైస్తవులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రతి చర్చికి దీపాలంకరణ కోసం 30 వేల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు జాన్ జహంగీర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. క్రైస్తవుల పవిత్ర పండుగ క్రిస్మస్ ను ఘనంగా జరుపుకొనేందుకు ప్రభుత్వ నిధుల కోసం ,ఆయా చర్చిల కమిటీ రీజస్టేషన్ కు సంబందించిన పేపర్స్ మరియు అకౌంట్ పాస్ బుక్ తదితర పేపర్లు సబ్మిట్ చేయాలని కోరారని ఆయన అన్నారు. చర్చి కమిటీ రిజిస్ట్రేషన్ కాపీలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురైయ్యే అవకాశం ఉందని చర్చి కమిటీ ల సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కావున ప్రభుత్వ సిబ్బందిచే సర్వే చేయించి , చర్చి ఉన్న ప్రతి చోటా ప్రభుత్వ నిధులు మంజూరు చేసి,ఆ నిధులు అన్ని చర్చిలకు అందేవిధంగా చూడాలని ఆయన కోరారు. యేసు ప్రభువు రాష్ట్ర ప్రజలందరినీ చల్లగా చూడాలని, క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలేరు నియోజకవర్గ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు పీటర్ బాబు, యాదగిరిగుట్ట మండలం నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు క్రీస్తు దాసు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ రాంనగర్ లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**- దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్...**

రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి డిసెంబర్ 19/



యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని 8వ వార్డు న్యూ రాంనగర్ కాలనీలో ఎన్నో యేండ్లుగా ఉన్న మంచినీటి సమస్యకి శాశ్వత పరి ష్కారం చేసి ఇంటింటికి నల్ల అందించి మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. పట్టణ సమీపంలోని 8వ వార్డు రాంనగర్ కాలనీలోని అమృత్ పథకం 2 కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పురపాలక సంఘాలను అభివృద్ధి చేయడం కోసం భువనగిరి పట్టణానికి ఏడు కోట్ల పైగా నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా నూతన పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని 8వ వార్డు న్యూ రాంనగర్ కాలనీ ఏర్పడి పది సంవత్సరాలకు పైగా కావస్తున్న భువనగిరి పురపాలక సంఘం మంచినీటి కుళాయిల ద్వారా ఇంటింటికి నీళ్లు రాక పట్టిపీడిస్తున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యుల సహకారంతో పట్టణాన్ని మరియు వార్డులోని న్యూరాంనగర్ కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి మంచినీటి పథకం ద్వారా ఈ కాలనీలో మూడు ఇంటర్నల్ లింకుల ద్వారా గేటు వాళ్లను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మంచి నీటిని అందించే విధంగా కాలనీలో ఉన్న ఇతర అభివృద్ధి పనులను సైతం త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు బెల్లం కొండ ఉపేందర్,కంఠం నరేష్,బెల్లం కొండ సురేష్, సుబ్బారావు, పబ్లిక్ హెల్త్ ఏఈ లోకేష్ మరియు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో మరోసారి హింస

ఢాకా: బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. భారత వ్యతిరేక ఆందోళనలు తీవ్రతరమయ్యాయి. రెబల్ గ్రూప్ లీడర్‌మరణించడంతో యువత ఆగ్రహంతో రెచ్చిపోయింది. నిరసన కారులు) బంగ్లాదేశ్‌లోని ప్రధాన మీడియా సంస్థలను ముట్టడించారు. మీడియా సంస్థల కార్యాలయాలను తగులబెట్టి, జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డారు. ఆందోళనకారులు ఢాకా, చిట్టగాంగ్‌లో రెచ్చిపోయారు. అల్లర్ల నేపథ్యంలో బంగ్లాదేశ్ లో భారతీయులకు కేంద్రం అడ్వైజరీ జారీ చేసింది. భారతీయులు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం కీలక సూచనలు జారీ చేసింది.విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హది మరణం తర్వాత గురువారం నుండి బంగ్లాదేశ్ హింసాత్మక నిరసనలతో అట్టుడుకుతోంది. జాతీయ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరింత అశాంతి చెలరేగుతుందనే ఆందోళనలు ఉన్నాయి. గత సంవత్సరం షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూలదోసిన తిరుగుబాటు సమయంలో విద్యార్థి నాయకుడిగా ఉన్న హదీ, గత శుక్రవారం ఢాకాలో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నప్పుడు ముసుగు ధరించిన దుండగుల కాల్పుల్లో గాయపడ్డాడు. మొదట అతనికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించిన తర్వాత సింగపూర్‌కు తరలించారు.అక్కడ ఆరు రోజుల పాటు లైఫ్ సపోర్ట్‌పై ఉన్న తర్వాత అతను మరణించాడు. ఢాకాలో గురువారం రాత్రి దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలైన ప్రథమ్ ఆలో, ది డైలీ స్టార్ కార్యాలయాలను గుంపులు ధ్వంసం చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌అయ్యాయి. శుక్రవారం నాడు, ది డైలీ స్టార్ కార్యాలయంపై మళ్లీ దాడి జరిగింది. ఈ రెండు మీడియా సంస్థలు తమ శుక్రవారం సంచిక ప్రచురణను నిలిపివేశాయి. నిరసనల్లో హాది పేరును ఉగ్రూతలూగిస్తూ భావోద్వేగపూరిత నినాదాలు వినిపించాయి. గురువారం రాత్రి వరకు అనేక ప్రాంతాలు ఉద్రిక్తంగా ఉన్నాయని, మరింత హింసను నివారించడానికి అదనపు భద్రతా దళాలను మోహరించినట్లు పలు మీడియా సంస్థలు వెల్లడించాయి.

# విద్యార్థి దశ నుంచే ఆరోగ్యం, సమాజ సేవ, దేశభక్తి అలవర్చుకోవాలి



**- ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి**

గజ్వేల్ రాయల్ పోస్ట్ న్యూస్ //

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం, సమాజ సేవ, దేశభక్తి వంటి విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లతో ఎదిగి, తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిపై సుమారు రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యతోపాటు వైద్యానికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. అదే విధంగా గురుకుల పాఠశాలల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ క్రీడా పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రీజినల్ కోఆర్డినేటర్ బహుమతి, విజిలెన్స్ ఆఫీసర్ గౌస్ అస్మా,, కుద్ద్ షీయ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మతిన్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సమీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, వాసవి, పరంజ్యోతి, ఇర్ఫత్ ఫాతిమా, ఉపాధ్యాయ బృందం తదితర నాయకులు పాల్గొన్నారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శనివారం,డిసెంబర్20,2025

## పని హక్కు పాలకుల దయ మీద

# ఆధారపడి ఉండాలన..?

**- మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవా...?**

**- ఇప్పటికైనా జీ రామ్ జీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కొనసాగించాలి**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్**

రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి డిసెంబర్ 19/



మోడీ విధానాల వల్ల రోజుకు భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం దాపురించిందని, ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడు రోజులు వచ్చాయని హక్కుగా ఉన్న చట్టాన్ని పని కోసం పాలకుల దయ మీద ఆధారపడి విధంగా జీ రామ్ జీ –2025 పథకం తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శుక్రవారం మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో తీసుకువచ్చిన వీబీ జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు సిపిఎం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగిర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని మారుస్తూ ఏకపక్షంగా పార్లమెంటులో తనకు నచ్చిన బిల్లును ఆమోదింప చేసుకోవడం చాలా దారుణమని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి గాంధీ పేరును మార్చి రాముడి పేరు పెట్టి పేదల పొట్ట కొట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. ఈ బిల్లు వల్ల వ్యవసాయ కూలీలు పేదలు నష్టపోయే పరిస్థితి ఉన్నదని దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని జాంగిర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చేశారు మోడీ ప్రభుత్వం దగ్గర స్పష్టత లేదని విమర్శించారు. ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని అన్నారు. వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శించారు. వరకు 90% ఉపాధి హామీ పనుల నిధులు కేంద్ర ప్రభుత్వం, 10% వాటా రాష్ట్ర ప్రభుత్వం ఉండేదని ఇప్పుడు కొత్త పథకంలో 40 % వాటా రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పటం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ఎత్తివేయాలనె కుట్రలో భాగమేనని అన్నారు. పనులను 4 రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులను చేర్చారని ఈ పనులు మొత్తము కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చటమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రలాల్లో ఎక్కువ వేతనాలు ఉంటే అవే కనీస వేతనాలుగా ఉండాలని ఇప్పుడు ఉన్న దానిని కొత్త బిల్లులో రద్దు చేశారని విమర్శించారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలని ఉన్న నిబంధన ఇప్పుడు తొలిగించారని అన్నారు. ఆధార్ నిబంధన కచ్చితంగా అమలు చేయడం లేదని సుప్రీం కోర్టుకు స్పష్టం చేసి ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింక్ , కొలతలతో వేతనాలు ఇస్తూ రెండు పూటల హాజరు , %ఎఎఎ% చట్ట విరుద్ధంగా పెట్టారని ఆందోళనకు చేస్తుంటే ఇప్పుడు బయమెట్రిక్, %ఖఆ%, జీపీఎస్ ను చట్ట బద్దం చెయ్యటం కంటే పేదలను ఉపాధి హామీ నుండి తొలగించడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఇప్పటి వరకూ పంచాయతీలు ప్రధాన పాత్ర ఉన్నదని ఇప్పుడు అన్ని అధికారాలు కేంద్రంకు ఉంటాయని చివరకు సోషల్ ఆడిట్ కూడా మనుషులు కాకుండా టెక్నాలజీ తో చేస్తామని ప్రభుత్వం చెబుతుందని దీని వలన ఉపయోగం ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు. ఉపాధి హామీ నిధులతో ఎస్సీ ,ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం ఇస్తున్న భూముల అభివృద్ధి, కాలనీల అభివృద్ధి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, నివాస ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ఉపాధి నిధులు మంజూరు చేస్తూ పనులు చేపట్టడం జరిగిందని ఇప్పుడు వాటి ప్రస్తావనే లేకుండా పోయిందని ఇలాంటి అనేక అంశాలు ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా అనేకం ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌలిక స్ఫూర్తికి పూర్తిగా నిర్వీర్యం , రద్దు ఇప్పుడున్న ఉపాధి చట్టంలో ఉందని అన్నారు. ఆనాడు గ్రామాల్లో పడిపోతున్న ఉపాధి పని దినాల వలన పేదలు బ్రతక లేరని ప్రభుత్య భాద్యతగా భావించి 100 రోజు ఉపాధి చట్టంగా వచ్చిందని. ఇప్పుడు మిషన్ గా మార్చటం వల్ల ఉపాధి అవకాశాలు మరింత కుదించటం కోసం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచ్చింది అని అన్నారు. ఈ కొత్త బిల్లు ఉపాధిని హరించేదిగా కొద్ది మేరకు ఉన్న ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోతవని అందుకే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టటమే ఉండాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య , ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, ఎండి సలీం, కొండమడుగు నాగమణి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎమ్మెల్యేల జీతం మూడింతలు




దేశంలోకెల్లా అత్యంత అధికంగా జీతం తీసుకునే ఎమ్మెల్యేలు ఎవరో తెలుసా? ఒరిస్సా నాయకులే. ఈ మధ్యనే ఆ శాసనసభ సమావేశాల చివరి రోజున వారి జీతాలు ఏక్‌దమ్మున మూడింతలు చేస్తూ బిల్లు ఆమోదించింది. దాంతోపాటే స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రుల జీతాలు కూడా పెంచేసింది. ఇప్పుడు వారికి నెలకు రూ.3 లక్షల 45 వేల జీతభత్యాలు వస్తాయి. ముఖ్యమంత్రికి అన్నీ కలిపి మరో యాభై వేలు అధికంగా ముదుతుంది. ఎమ్మెల్యే వేతనం రూ.35 వేల నుంచి రూ.90 వేలకు పెరిగితే భత్యాలు ఏకంగా రూ.65 వేల నుంచి రూ.2.55 లక్షలకు పెరుగుతాయి. ఇదే ఊపులో మాజీ ఎమ్మెల్యేల పెన్షన్లు కూడా భారీగా పెరుగుతున్నాయట. 2017 తర్వాత పెరుగుతున్న ఈ వేతనాల నిర్ణయం 2024 జూన్ నుంచి అమలులోకి వస్తుందట. అంటే వెనకటి కాలానికీ వర్తిస్తుందన్నమాట. ఒరిస్సాను వరుసగా పాలించిన బిజెడి ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పాలన స్థానంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేశాక జరుగుతున్న మార్పు ఇది. అయితే ఇవేవీ బిల్లు ఏకగ్రీవ ఆమోదానికి ఆటంకం కాలేదు. కాకపోతే క.తు (కంటి తుడుపు) ప్రక్రియ కోసం నవీన్ పట్నాయక్ తను పెంచిన జీతం తీసుకోబోనని, ఆ మొత్తం పేదల కోసం ఖర్చు చేయాలని కోరారు. లోపల అన్నిటికీ ముద్రేసేసి బయటికొచ్చి భంగిమలేమిటని శాసనసభ లాబీల్లో గుసగుసలూ వినిపించకపోలేదు మరి. జీతాలు ఇంత పెంచుకున్నారు సరే! జవాబుదారీతనం, బాధ్యతలు ఏమైనా పెంచుతున్నారా అని కొందరు సవాలు చేశారు కూడా. ఇవన్నీ చూస్తుంటే ఒకప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య పార్లమెంటులో చేసిన ప్రసంగం గుర్తుకు రాకమానదు. ఎంపీల జీతాల పెంపును వ్యతిరేకిస్తూ ముందు కార్మికుల కనీస వేతనం పెంచే చర్చ చేయాలని ఆయన వాదించారుఈ మధ్య వందేమాతరం చర్చ నెహ్రూపై ఆరోపణల సమయంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఒక ఆఫర్ చేశారు. నిరతరంఏదో విధంగా నెహ్రూపై నిందారోపణలు వెతికేబదులు ఒకరోజు ప్రత్యేక చర్చ పెడదాం. ఎంతసేపు చెబుతావో ఎన్ని ఆరోపణలు చేస్తారో చేసుకోండి అని ఆమె నవ్వుతూ అన్నారు. సభాపతి ఓం బిర్లా సర్కారును కాపాడ్డం కోసం విషయంపై మాట్లాడమని ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్రధాన మంత్రుల మ్యూజియం, గ్రంథాలయం (పి.ఎం.ఎం.ఎల్)లో నెహ్రూ లేఖలు మాయమైనాయనే ఆరోపణ కూడా ఈ పరంపరలో భాగమేనా? తీన్‌మూర్తి భవన్‌లో నెహ్రూ మ్యూజియంను ఈ పేరుతో మార్పు చేశారన్నది తెలిసిన విషయమే. ఈ కేంద్రం నిర్వాహకులలో ఒకరైన రివాజ్ ఖద్రీ చేసిన ఆరోపణ ఇందుకు కారణమైంది. నెహ్రూ వ్యక్తిగత లేఖలను సోనియా గాంధీ తీసుకుపోయారనేది ఆయన ఆరోపణ. నెహ్రూ–ఎడ్వినా మౌంట్‌బాటెన్ మధ్య నడిచిన లేఖలు సోనియా ఆదేశాలపై 2008లో మాయం చేశారని ఖద్రీ ఆరోపించారు. వీరిద్దరి మధ్య ఏదో వ్యవహారం నడిచిందనే కథలు చాలా కాలంగా ప్రచారంలో వున్నాయి. నెహ్రూ వంటి వారిపై చవకబారు పోస్టులు పెట్టి ఇప్పటికీ సంఘ్‌పరివార్ సంతోషిస్తుంటుంది. కనుక బిజెపి ఈ అంశంపై ఫోకస్ పెట్టడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. అయితే వారి ఈ ప్రచారం కేవలం కల్పితమని ప్రభుత్వమే ఖండించాల్సి వచ్చింది. మ్యూజియంలో నెహ్రూకు సంబంధించిన పత్రాలేమీ తప్పిపోలేదని సాంస్కృతిక శాఖామంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తమ పార్టీ సభ్యుడే అయిన సంబిత్ పాత్రకు సమాధానమిచ్చారు. అసలు ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదని కూడా బల్ల గుద్ది మరీ చెప్పారు. దీనిపై క్షమాపణ చెబుతారా అని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ ట్వీట్ చేశారు. ఎందుకు చెబుతారు?భావ ప్రకటనా స్వేచ్ఛకూ మోడీ సర్కారుకు బొత్తిగా పొసగదు కదా. 30వ కేరళ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి (ఐ.ఎఫ్.ఎఫ్.కె) ఎంపిక చేసిన 19 చిత్రాలకు కేంద్రం కాలడ్డం పెట్టింది. వాటిని ప్రదర్శించడానికి లేదని సెన్సార్ బోర్డు తాఖీదు పంపింది. అయితే కేరళ ప్రగతిశీల సంస్కృతీ సంప్రదాయాలు ఈ కేంద్ర ప్రభుత్వానికి బోధపడవని రాష్ట్ర సాంస్కృతిక మంత్రి షాజీ చెరియన్ ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ 19 చిత్రాలు అంతర్జాతీయంగా మన్నన పొందినవే. విమర్శకులూ మెచ్చుకున్నవే, చిత్రోత్సవ ప్రతినిధులు వాటిని చూసేందుకున్న హక్కును మనమెలా నిరాకరించగలం? అని ఆయన ప్రశ్నించారు. చిత్రోత్సవ ప్రధాన వేదిక అయిన టాగూర్ ఆడిటోరియం దగ్గర డివైఎఫ్ఐ నిరసన ప్రదర్శన కూడా జరిపింది. ఈలోగా ఓ అడుగు వెనక్కు వేసిన కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ వాటిలో అయిదు చిత్రాలకు అనుమతినిస్తున్నట్టు తెలియజేసింది. బీఫ్, ఈగల్స్ ఆఫ్ రిపబ్లిక్, హార్ట్ ఆఫ్ ద వోల్ఫ్, వన్స్ అపాన్ ఎ టైమ్%శౌ%ప్రదర్శించుకోవచ్చని తెలిపింది. అయితే మిగిలిన 14 సినిమాలు కూడా అనుకున్నట్టే వేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలస్తీనా 36, ఆల్ దటీజ్ లెఫ్ట్ ఆఫ్ యూ%శౌ%వంటివి వాటిలో వున్నాయి. సోవియట్ దర్శకుడు ఐజెన్‌స్టీన్ క్లాసిక్ 'బ్యాటిల్ షిప్ పోటెమ్‌కిన్' కూడా వాటిలో వుంది. పోలీసు క్రౌర్యాన్ని చూపే 'సంతోష్' ప్రదర్శన వుండబోతోంది. గురువారం మొదలయ్యే ఈ ఉత్సవంలో మౌరిటానియాకు చెందిన ప్రఖ్యాత దర్శకుడు అబద్‌రహమానే సిసాకోకు జీవన సాఫల్య పురస్కారం అందిస్తారు. ఆయన చిత్రాలు 'టింబక్టు, బ్లాక్ టీ' కూడా ప్రదర్శించబోతున్నారు.

# కొడకండ్లలో 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక



**- సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు**

గజ్వేల్ రాయల్ పోస్ట్ న్యూస్ :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో పది శాతం కూడా గెలవదని కాంగ్రెస్ భావించిందని, అయితే 40 శాతం స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకోవడంతో సీఎం రేవంత్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యారని వ్యాఖ్యానించారు. తొలి విడత ఫలితాలు వచ్చిన వెంటనే హైదరాబాద్ నుంచి రెండో, మూడో విడత ఎన్నికలకు డబ్బు మూటలు పంపించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 80 నుంచి 90 శాతం డీసీసీలు, జడ్పీలు, అలాగే 99 శాతం మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 40 శాతం స్థానాలను గెలుచుకుందని, ప్రజల మద్దతు ఇంకా తమకే ఉందని అన్నారు.గజ్వేల్ నియోజకవర్గంలోని 179 సర్పంచ్ స్థానాల్లో 92 బీఆర్ఎస్ గెలిచిందని, 68 కాంగ్రెస్ గెలిచిందని పేర్కొన్నారు. సీఎం హోదాలో ఉండి లెక్కలు తారుమారు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.గత రెండు సంవత్సరాలుగా గజ్వేల్‌కు తగిన అభివృద్ధి జరగలేదని, రోడ్లపై తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని ఆరోపించారు. ఫుడ్ పాయిజన్ ఘటనల్లో పిల్లలు ఆసుపత్రులకు వెళ్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, ఎంజీఎం ఆసుపత్రిలో మంచాలపై ఎలుకలు తిరుగుతున్న దృశ్యాలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం చేయడం వాస్తవం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు.

# 'గుర్రం పాపిరెడ్డి'

తెలుగు ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని పంచేందుకు 'గుర్రం పాపిరెడ్డి' అనే వెరైటీ డార్క్ కామెడీ చిత్రం సిద్ధమైంది. యంగ్ హీరో నరేష్ ఆగస్త్య, 'జాతిరత్నాలు' ఫేమ్ ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన ఈ సినిమా రేపు (డిసెంబర్ 19) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగులో ఇప్పటివరకు ఇలాంటి కథాంశం రాలేదని, ఇది ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.ఈ చిత్ర ప్రీ–రిలీజ్ ఈవెంట్ సందర్భంగా దర్శకుడు మురళీ మనోహర్ మాట్లాడుతూ.. మన నేటివిటీకి దగ్గరగా ఉంటూనే, తెలుగులో ఇంతకు ముందెన్నడూ చూడని కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించామని తెలిపారు. నిర్మాతలు సైతం ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు.ఈ సినిమాలో తాను నాలుగు విభిన్న గెటప్స్‌లో, ముఖ్యంగా ఓల్డ్ ఏజ్ పాత్రలో కనిపించనున్నట్లు హీరో నరేష్ ఆగస్త్య చెప్పారు. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ.. తాను సౌదామిని అనే విభిన్న పాత్ర పోషించానని వెల్లడించారు.డా. సంధ్య గోలీ సమర్పణలో వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ నిర్మించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, యోగి బాబు, ప్రభాస్ శ్రీను వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కృష్ణ సౌరభ్ సంగీతం అందించారు.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికల అభ్యర్థి మృతి.. దాడులు, దహనాలు.. పత్రికా కార్యాలయాలకు నిప్పు



- బంగ్లాదేశ్ నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతితో తీవ్ర ఉద్రిక్తత
- ఢాకా సహా పలు నగరాల్లో హింసాత్మక నిరసనలు, దహనాలు
- భారత వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన వీధులు
- ప్రజలు శాంతంగా ఉండాలని ప్రధాని మహమ్మద్ యూనస్ విజ్ఞప్తి
- శనివారం సంతాప దినంగా ప్రకటించిన తాత్కాలిక ప్రభుత్వం

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివాదాస్పద నేత, ఎన్నికల అభ్యర్థి షరీఫ్ ఉస్మాన్ హాదీ (32) మరణంతో దేశవ్యాప్తంగా హింసాత్మక నిరసనలు భగ్గుమన్నాయి. భారత వ్యతిరేక వ్యాఖ్యలతో ప్రాచుర్యం పొందిన ఆయన మృతితో వేలాది మంది రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. హంతకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పలు నగరాల్లో దాడులు, దహనాలకు పాల్పడ్డారు.ఢాకాలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తుండగా గత శుక్రవారం గుర్తుతెలియని దుండగులు ఆయన తలపై కాల్పులు జరిపారు. సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. ఈ వార్త తెలియగానే ఆయన అనుచరులు వేలాదిగా వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగారు. రాజధాని ఢాకాలోని 'ది డైలీ స్టార్', 'ప్రోథోమ్ ఆలో' వంటి ప్రముఖ వార్తాపత్రికల కార్యాలయాలకు నిప్పు పెట్టడంతో సిబ్బంది లోపల చిక్కుకుపోయారు.ఈ హింస ఢాకాకే పరిమితం కాలేదు. పోర్టు నగరమైన చిట్టగాంగ్‌లో భారత సహాయ హైకమిషన్ కార్యాలయం వెలుపల ఆందోళనకారులు గుమిగూడి భారత వ్యతిరేక నినాదాలు చేశారు. రాజ్‌షాహీలో బంగాబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ నివాసానికి, అవామీ లీగ్ కార్యాలయానికి నిరసనకారులు నిప్పుపెట్టారు.2024లో విద్యార్థుల ఉద్యమంతో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయి, ఆమె భారత్‌కు వెళ్లినప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేకత పెరుగుతోంది. ప్రస్తుతం నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ఫిబ్రవరి 12న దేశంలో సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉంది.హాదీ మరణంపై స్పందించిన ప్రధాని మహమ్మద్ యూనస్, ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి తీరని లోటని అన్నారు. ఈ ఘటనపై పారదర్శక దర్యాప్తు జరిపి, దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. హింస ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. హాదీకి నివాళిగా ప్రభుత్వం శనివారం సంతాప దినంగా ప్రకటించింది.

# అరబ్ దేశాల్లో పరువు తీస్తున్న పాకిస్థాన్ బిచ్చగాళ్లు... మక్కా, మదీనాలో చేతివాటం కూడా

- సౌదీ అరేబియా నుంచి 56 వేల మంది పాకిస్థాన్ యాచకుల బహిష్కరణ
- ఈ ఏడాది వివిధ దేశాల నుంచి 66 వేలకు పైగా పాకిస్థానీల తిరస్కరణ
- వ్యవస్థీకృత భిక్షాటనతో పాకిస్థాన్ ప్రతిష్ఠకు తీవ్ర భంగం
- పాకిస్థాన్ పౌరులకు వీసాలు పూర్తిగా నిలిపివేసిన యూఏఈ
- విదేశాల్లో పట్టుబడుతున్న జేబు దొంగల్లోనూ పాకిస్థానీయులే అధికం



– భిక్షాటనకు పాల్పడుతున్న పాకిస్థాన్ పౌరులపై సౌదీ అరేబియా, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. నేర కార్యకలాపాలు, యాచనను అరికట్టే చర్యల్లో భాగంగా గత కొన్నేళ్లుగా ఒక్క సౌదీ అరేబియానే ఏకంగా 56 వేల మంది పాకిస్థానీ బిచ్చగాళ్లను గుర్తించి దేశం నుంచి బహిష్కరించింది. ఈ షాకింగ్ వాస్తవాలు పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (%ఖీ×ూ%) ఇటీవల అక్కడి జాతీయ అసెంబ్లీ స్టాండింగ్ కమిటీకి సమర్పించిన నివేదికతో వెలుగులోకి వచ్చాయి.అక్రమ వలసలు, భిక్షాటనపై ఉక్కుపాదం మోపుతున్న వివిధ దేశాలు 2025 సంవత్సరంలోనే ఇప్పటివరకు 66,154 మంది పాకిస్థాన్ పౌరులను వెనక్కి పంపించాయి. గత ఏడాది ఈ సంఖ్య కేవలం 35 వేలుగా ఉండటం గమనార్హం. ఇలా బహిష్కరణకు గురైన వారిలో 51 వేల మందికి పైగా వర్క్ వీసా, పర్యాటక వీసా, ఉమ్రా వీసాలపై వెళ్లి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లు తేలింది. ఈ ఏడాది సౌదీ అరేబియా 24 వేల మంది పాకిస్థానీయులను, దుబాయ్ 6 వేల మందిని, అజర్‌బైజాన్ 2,500 మందిని యాచన ఆరోపణలపై బహిష్కరించాయి.ఈ వ్యవహారంపై %ఖీ×ూ% డైరెక్టర్ జనరల్ రిఫాత్ ముఖ్తార్ మాట్లాడుతూ, "పాకిస్థాన్ నుంచి అక్రమ వలసలు కేవలం గల్ఫ్ దేశాలకే పరిమితం కాలేదు. ఆఫ్రికా, ఐరోపా దేశాలతో పాటు కాంబోడియా, థాయ్‌లాండ్ వంటి దేశాల పర్యాటక వీసాలను కూడా దుర్వినియోగం చేస్తున్నారు. ఇలాంటి వ్యవస్థీకృత ముఠాల వల్ల అంతర్జాతీయంగా పాకిస్థాన్ ప్రతిష్ఠ దెబ్బతింటోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంబోడియాకు టూరిస్ట్ వీసాలపై వెళ్లిన 24 వేల మంది పాకిస్థానీయులలో సగం మంది మాత్రమే తిరిగి రాగా, మయన్మార్‌కు వెళ్లిన 4 వేల మందిలో 2,500 మంది గల్లంతయ్యారు.మక్కా, మదీనా వంటి పవిత్ర పుణ్యక్షేత్రాల వద్ద భిక్షాటన చేస్తూ పట్టుబడుతున్న వారిలో 90 శాతం మంది పాకిస్థానీయులే ఉంటున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాకుండా, అక్కడి జేబు దొంగల్లో కూడా అత్యధికులు పాకిస్థాన్ జాతీయులేనని తేలింది. ఈ పరిణామాల నేపథ్యంలో యూఏఈ ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేసింది. ఈ అక్రమ ముఠాల చర్యల వల్ల నిజాయితీగా ఉపాధి కోసం, యాత్రల కోసం వెళ్లే పాకిస్థానీయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# నాకు.. కేటీఆర్‌కు మధ్య చిచ్చుపెట్టే కుట్ర: రేవంత్‌పై హరీశ్ ఫైర్



- రేవంత్‌రెడ్డికి పంచాయతీ ఫలితాలతో అసహనం పెరిగింది
- నాకు, కేటీఆర్‌కు మధ్య విభేదాలు సృష్టించాలని కుట్ర
- ఎప్పటికీ నా గుండెల్లో కేసీఆర్, చేతిలో గులాబీ జెండానే
- కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలపై కలిసికట్టుగా పోరాడతాం
- కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయడమే మా లక్ష్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. "అనేకసార్లు చెప్పా.. మళ్లీ చెబుతున్నా.. రాసి పెట్టుకోండి రేవంత్‌రెడ్డి.. ఎప్పటికైనా నా గుండెల్లో ఉండేది కేసీఆరే. నా చేతిలో ఉండేది గులాబీ జెండానే" అని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలతో సీఎంకు అసహనం పెరిగిపోయిందని, ఓటమి భయంతోనే తనకూ, కేటీఆర్‌కు మధ్య విభేదాలు సృష్టించి బీఆర్ఎస్‌ను బలహీనపరచాలని చూస్తున్నారని ఆరోపించారు.గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రోజురోజుకీ పరిస్థితులు చేయిదాటిపోతున్నాయనే ఆందోళనతోనే సీఎం ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయన చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు ఫలించవని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలపై తానూ, కేటీఆర్ మరింత సమన్వయంతో, రెట్టించిన ఉత్సాహంతో పోరాడతామని తెలిపారు. తెలంగాణకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌ను గద్దె దించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.చిల్లర రాజకీయాలు మానుకొని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని, మెదక్ జిల్లా రైతులు యాసంగి పంట వేయాలా వద్దా అనే గందరగోళంలో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో బోర్లు వేయని రైతులు.. ఇప్పుడు అప్పులు చేసి బోర్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విజయపథంలో పయనించి, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# వైద్య రంగంలో 'జియో' మరో సంచలనం.. రూ.1000కే క్యాన్సర్ ముందస్తు పరీక్ష!



- వైద్య పరీక్షల రంగంలోకి దిగుతున్న రిలయన్స్ సంస్థ
- రూ.10 వేల విలువైన టెస్ట్‌ను రూ.1000కే అందించే ప్రణాళిక
- జినోమిక్ సైన్స్ ద్వారా భవిష్యత్ రోగాల ముందస్తు గుర్తింపు
- బెంగళూరుకు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్‌తో సేవలు
- సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్న ముఖేశ్ అంబానీ

టెలికం రంగంలో జియోతో సంచలనం సృష్టించిన రిలయన్స్ సంస్థ ఇప్పుడు వైద్య పరీక్షల రంగంలో మరో భారీ విప్లవానికి సిద్ధమవుతోంది. భవిష్యత్తులో వచ్చే వ్యాధులను ముందుగానే పసిగట్టేందుకు ఉపయోగపడే జెనెటిక్ పరీక్షలను అత్యంత చౌకగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.10,000 ఉన్న క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షను కేవలం రూ.1000కే అందించాలని యోచిస్తోంది.నాలుగేళ్ల క్రితం రూ.393 కోట్లతో కొనుగోలు చేసిన బెంగళూరుకు చెందిన 'స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్' సంస్థ ద్వారా రిలయన్స్ ఈ డయాగ్నస్టిక్ సేవలను ప్రారంభించనుంది. ఈ సంస్థ జినోమిక్ సైన్స్ టెక్నాలజీని ఉపయోగించి రక్తం, లాలాజలం లేదా శరీర కణజాల నమూనాలతో భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను గుర్తిస్తుంది. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ఈ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుంది.ఈ ప్రణాళికపై రిలయన్స్ సీనియర్ అధికారి, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ నీలేశ్ మోదీ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వైద్య పరీక్షలు అందుబాటులో ఉండాలనేది ముఖేశ్ అంబానీ లక్ష్యమని, అందుకే ఈ ప్రాజెక్టుకు ప్రత్యేకంగా టైమ్‌లైన్ పెట్టుకోలేదని తెలిపారు. చౌక ధరలకే పరీక్షలు అందించి సమాజంపై తమదైన ముద్ర వేయాలనుకుంటున్నామని వివరించారు.ఇప్పటికే ఈ సంస్థ 'క్యాన్సర్ స్పాట్' అనే ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత జినోమ్ సీక్వెన్సింగ్ మోడల్‌ను అభివృద్ధి చేసింది. దీని ద్వారా కాలేయం, రొమ్ము, కడుపు క్యాన్సర్లతో సహా పది రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చు. అయితే ఇది కేవలం స్క్రీనింగ్ పరీక్ష మాత్రమే. ఇందులో పాజిటివ్‌గా తేలితే, కచ్చితమైన నిర్ధారణ కోసం తదుపరి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ టెస్టులో పాజిటివ్ వచ్చిన 100 మందిలో 20 నుంచి 30 మందికి క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతోందని సంస్థ వర్గాలు తెలిపాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

- బీఆర్ఎస్ హయాం ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తునకు కొత్త సిట్
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యుల బృందం
- దర్యాప్తు వేగంగా పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశాలు
- ఇటీవల లొంగిపోయిన మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు
- ప్రతిపక్ష నేతలు, జడ్జీల ఫోన్లను ట్యాప్ చేశారని ప్రధాన ఆరోపణ






బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును ప్రభుత్వం మరింత వేగవంతం చేసింది. ఈ కేసు విచారణ కోసం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ పర్యవేక్షణలో 9 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) కొత్తగా ఏర్పాటు చేసింది. ఈ మేరకు డీజీపీ బి. శివధర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కొత్త సిట్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సిద్దిపేట సీపీ ఎస్.ఎం. విజయ్ కుమార్, డీసీపీలు రితిరాజ్, కె. నారాయణ రెడ్డి వంటి సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఏసీపీ పి. వెంకటగిరి దర్యాప్తు అధికారిగా కొనసాగుతారు. కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసి, సాధ్యమైనంత త్వరగా చార్జిషీట్ దాఖలు చేయాలని డీజీపీ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 12న సిట్ ముందు లొంగిపోయిన వారం రోజులకే ఈ కొత్త బృందాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం.బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని భావించిన రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం అక్రమంగా ట్యాప్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఏడాది మార్చిలో మాజీ డీఎస్పీ డి. ప్రణీత్ రావు అరెస్టుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత పలువురు పోలీసు అధికారులను కూడా అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో సీనియర్ అధికారులతో కొత్త సిట్‌ను ఏర్పాటు చేయడం కేసు దర్యాప్తులో కీలక పరిణామంగా భావిస్తున్నారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శనివారం,డిసెంబర్20,2025

# కళ్లను ప్రేమిద్దాం


%''సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్నారు. కళ్లు మన ముఖానికి ఆభరణాలు. కళ్ల అందాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించని కవులు వుండరంటే అతిశయోక్తి కాదేమో. 'మెరిసే తారలదే రూపం / విరిసే పువ్వులదే రూపం/ అది నా కంటికి శూన్యం/ మనసున కొలువై/మమతల నెలవై వెలసిన దేవిది ఏ రూపం/ అది నా కంటికి శూన్యం' అంటారు 'సిరివెన్నెల'. ప్రకృతి, పువ్వులు, తారలు, ప్రేయసీ%ొ% ఇవేకాదు%ొ% మనిషికి నచ్చేవి, మనసు మెచ్చేవి కంటి నిండా దర్శించి, మది నిండా నింపుకోవాలంటే, వాటిని చూడగలిగే దృష్టి వుండాలి. ఆ కళ్లు ఆరోగ్యంగా వుండాలి. కళ్లు ఎంత ఆరోగ్యంగా వుంటే, ఆ మనిషి అంతే ఆరోగ్యంగా వుంటారు. అందుకే వాటిని కాపాడుకోవడం మన విధి. చాలా మంది కళ్ల విషయంలో అజాగ్రత్తగా వుంటారు. కళ్లు తెరిచిన దగ్గర నుంచి తిరిగి మూసేవరకు మనకు నిత్యం కళ్లతోనే పని. మనకు గుండె ఎంత ముఖ్యమో. కళ్లు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి' అంటారు ఆప్తమాలజిస్ట్ సారా మాలింగ్. మనం బాగా పరిగెత్తినప్పుడు గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతుంది. ఆ సమయంలో పరుగు ఆపి, కాస్త విరామం తీసుకుంటాం. కానీ, కళ్ల దగ్గరకొచ్చేసరికి ఇలాంటి సడలింపులేమీ వుండవు. ఎలాంటి విరామం లేకుండా పనిచేస్తూనే వుంటాయి. ప్రస్తుతం కళ్లపై మరింత భారం, ఒత్తిడి పెరిగింది. చదువుకునే పిల్లలు ప్రింట్ మాధ్యమాల నుంచి దృశ్య (స్క్రీన్) మాధ్యమాల వైపు మారిపోతున్నారు. ఈ ప్రభావం దృష్టి లోపానికి దారి తీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 220 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన దృష్టి లోపంతో బాధపడుతున్నారని, 2040 వాటికి మన పిల్లల్లో 50 శాతం పైగా కళ్లద్దాలు ధరించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఒక అంచనా.ఆధునిక జీవనశైలి మనిషి చుట్టూ అల్లుకున్న సాలెగూడులా మారింది. కుటుంబం, కెరీర్, అభివృద్ధి వంటివి మనిషి జీవన శైలిని పూర్తిగా మార్చేశాయి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టాబ్లెట్లు మన రోజువారీ జీవితాల్లో అంతర్భాగమయ్యాయి. ఉద్యోగాలు ఎక్కువగా డిజిటల్ మాధ్యమాలపై ఆధారపడటం, పిల్లల నుంచి పెద్దల వరకూ గంటల తరబడి స్క్రీన్ల ముందే గడపడం ఇప్పుడు కామన్ అయింది. దీని మూలంగా దృష్టి లోపాలు, కళ్లు పొడివారడం, మయోపియా వంటి కంటి సమస్యలు వృద్ధి చెందుతున్నాయి. ఆధునిక జీవనశైలితో ముడిపడిన పిల్లల్లో మయోపియా కేసులు ప్రపంచవ్యాప్తంగా రెట్టింపు అయినట్లు ఇటీవల ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన హెచ్చరిస్తోంది. ప్రకృతితో మమేకం కావడం తగ్గడం, నిత్యం వర్క్ ఫ్రమ్ హోమ్, స్క్రీన్ టైమ్ పెరగడం, శారీరక చలనం తగ్గిపోవడం వంటి అంశాలు%ొ%కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేగాక చిన్న వయసులోనే అంధత్వం బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం 'ప్రపంచ దృష్టి దినోత్సవం' రుపుకుంటున్నారు. కంటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అంధత్వాన్ని నివారించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఒక్కో ఏడాది ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. గతేడాది 'మీ కళ్లను ప్రేమించండి' అన్న థీమ్ ప్రతి మనిషిలో కంటి ఆరోగ్యంపై మక్కువ పెంచాలని పిలుపునిచ్చింది.'కళ్లు మనసుకు అద్దం లాంటివి' అంటారు షేక్స్పియర్, మన జీవితంలో 80 శాతం సమాచారాన్ని కళ్ల ద్వారానే గ్రహిస్తామట. ఎవరైనా చూపు కోల్పోయినప్పుడు, అది వారి జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది. కళ్లను ప్రేమించడం అంటే, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం, వాటికి అవసరమైణ రక్షణ ఇవ్వడం. పిల్లలైనా, పెద్దలైనా సాధ్యమైనంత వరకూ డిజిటల్ స్క్రీన్లకు దూరంగా వుండాలి. అంతేకాదు. ప్రతి ఏడాది కార్యాలయాల్లో 350 లక్షల కంటి గాయాలు సంభవిస్తున్నాయని అంచనా. అన్ని అంధత్వ కేసుల్లో%ొ% 90 శాతం అంధత్వాన్ని ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేస్తే%ొ%అది పెద్ద సమస్యగా మారే ప్రమాదం వుంది. ఇక్కడ అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. 'మీరు ఎక్కువగా మనిషి కంటే మెషీన్లకే సమయం కేటాయిస్తే%ొ%క్రియేటివిటీని కోల్పోతారు' అంటారు యాపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్. ఉద్యోగపు ఒత్తిడిలో, డిజిటల్ స్క్రీన్లు, రేడియేషన్ల మధ్య ఆధునిక జీవనశైలికి తలొగ్గినా%ొ% కంటిచూపును ఆరోగ్యంగా వుంచుకోవాలి. మన కళ్లను మనం ప్రేమించాలి. ఇది ప్రపంచ దృష్టి దినోత్సవ సందేశం%''సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్నారు. కళ్లు మన ముఖానికి ఆభరణాలు. కళ్ల అందాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించని కవులు వుండరంటే అతిశయోక్తి కాదేమో. 'మెరిసే తారలదే రూపం / విరిసే పువ్వులదే రూపం/ అది నా కంటికి శూన్యం/ మనసున కొలువై/మమతల నెలవై వెలసిన దేవిది ఏ రూపం/ అది నా కంటికి శూన్యం' అంటారు 'సిరివెన్నెల'. ప్రకృతి, పువ్వులు, తారలు, ప్రేయసీ%ొ% ఇవేకాదు%ొ% మనిషికి నచ్చేవి, మనసు మెచ్చేవి కంటి నిండా దర్శించి, మది నిండా నింపుకోవాలంటే, వాటిని చూడగలిగే దృష్టి వుండాలి. ఆ కళ్లు ఆరోగ్యంగా వుండాలి. కళ్లు ఎంత ఆరోగ్యంగా వుంటే, ఆ మనిషి అంతే ఆరోగ్యంగా వుంటారు. అందుకే వాటిని కాపాడుకోవడం మన విధి. చాలా మంది కళ్ల విషయంలో అజాగ్రత్తగా వుంటారు. కళ్లు తెరిచిన దగ్గర నుంచి తిరిగి మూసేవరకు మనకు నిత్యం కళ్లతోనే పని. మనకు గుండె ఎంత ముఖ్యమో. కళ్లు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి' అంటారు ఆప్తమాలజిస్ట్ సారా మాలింగ్. మనం బాగా పరిగెత్తినప్పుడు గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతుంది. ఆ సమయంలో పరుగు ఆపి, కాస్త విరామం తీసుకుంటాం. కానీ, కళ్ల దగ్గరకొచ్చేసరికి ఇలాంటి సడలింపులేమీ వుండవు. ఎలాంటి విరామం లేకుండా పనిచేస్తూనే వుంటాయి. ప్రస్తుతం కళ్లపై మరింత భారం, ఒత్తిడి పెరిగింది. చదువుకునే పిల్లలు ప్రింట్ మాధ్యమాల నుంచి దృశ్య (స్క్రీన్) మాధ్యమాల వైపు మారిపోతున్నారు. ఈ ప్రభావం దృష్టి లోపానికి దారి తీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 220 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన దృష్టి లోపంతో బాధపడుతున్నారని, 2040 వాటికి మన పిల్లల్లో 50 శాతం పైగా కళ్లద్దాలు ధరించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఒక అంచనా.ఆధునిక జీవనశైలి మనిషి చుట్టూ అల్లుకున్న సాలెగూడులా మారింది. కుటుంబం, కెరీర్, అభివృద్ధి వంటివి మనిషి జీవన శైలిని పూర్తిగా మార్చేశాయి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టాబ్లెట్లు మన రోజువారీ జీవితాల్లో అంతర్భాగమయ్యాయి. ఉద్యోగాలు ఎక్కువగా డిజిటల్ మాధ్యమాలపై ఆధారపడటం, పిల్లల నుంచి పెద్దల వరకూ గంటల తరబడి స్క్రీన్ల ముందే గడపడం ఇప్పుడు కామన్ అయింది. దీని మూలంగా దృష్టి లోపాలు, కళ్లు పొడివారడం, మయోపియా వంటి కంటి సమస్యలు వృద్ధి చెందుతున్నాయి. ఆధునిక జీవనశైలితో ముడిపడిన పిల్లల్లో మయోపియా కేసులు ప్రపంచవ్యాప్తంగా రెట్టింపు అయినట్లు ఇటీవల ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన హెచ్చరిస్తోంది. ప్రకృతితో మమేకం కావడం తగ్గడం, నిత్యం వర్క్ ఫ్రమ్ హోమ్, స్క్రీన్ టైమ్ పెరగడం, శారీరక చలనం తగ్గిపోవడం వంటి అంశాలు%ొ%కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేగాక చిన్న వయసులోనే అంధత్వం బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం 'ప్రపంచ దృష్టి దినోత్సవం' రుపుకుంటున్నారు. కంటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అంధత్వాన్ని నివారించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఒక్కో ఏడాది ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. గతేడాది 'మీ కళ్లను ప్రేమించండి' అన్న థీమ్ ప్రతి మనిషిలో కంటి ఆరోగ్యంపై మక్కువ పెంచాలని పిలుపునిచ్చింది.'కళ్లు మనసుకు అద్దం లాంటివి' అంటారు షేక్స్పియర్, మన జీవితంలో 80 శాతం సమాచారాన్ని కళ్ల ద్వారానే గ్రహిస్తామట. ఎవరైనా చూపు కోల్పోయినప్పుడు, అది వారి జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది. కళ్లను ప్రేమించడం అంటే, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం, వాటికి అవసరమైణ రక్షణ ఇవ్వడం. పిల్లలైనా, పెద్దలైనా సాధ్యమైనంత వరకూ డిజిటల్ స్క్రీన్లకు దూరంగా వుండాలి.

# దారీ తెన్నూ లేని పరిస్థితిలో పెట్టుబడిదారీ వ్యవస్థ




%ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రయాణిస్తున్న దారి మూసుకు పోయింది. నయా ఉదారవాద వ్యవస్థలో నడిచే ప్రతీ దేశంలోనూ తీవ్రంగా పెరిగిపోయిన ఆదాయాల వ్యత్యాసాలు వ్యవస్థలో మాంద్యం ఏర్పడడానికి దారితీశాయి. ధనికులతో పోల్చితే పేదలకు వచ్చే ఆదాయంలో ఖర్చు చేసే శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుచేత ధనిక, పేద తరగతుల ఆదాయాల మధ్య వ్యత్యాసాలు పెరిగితే అప్పుడు ఉత్పత్తి సామర్థ్యం పెరిగినంత వేగంగా వినిమయం పెరగదు. అందువలన వృద్ధి రేటు మందగిస్తుంది. దాని వలన నిరుద్యోగం మరింత పెరుగుతుంది. 2008లో అమెరికాలో రియల్ ఎస్టేట్ బుడగ పేలిపోయినప్పటి నుంచీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ పరిస్థితిలోనే ఇరుక్కుపోయింది. రియల్ ఎస్టేట్ బుడగ పెరుగుతున్నంత కాలమూ ఆర్థిక మాంద్యం ఏర్పడకుండా ఆపింది. ఒక్కసారి అది పేలిపోగానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యం ఆవరించింది.రెండవ ప్రపంచ యుద్ధం అనంతర కాలంలో ఆర్థిక మాంద్యాన్ని నివారించడానికి రెండు ప్రామాణికమైన పద్ధతులను అనుసరిస్తూ వచ్చారు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం మాంద్యాన్ని నివారిస్తుంది. ఆ వ్యయాన్ని భర్తీ చేయడానికి ద్రవ్యలోటుని పెంచడమో లేక సంపన్నుల మీద అదనంగా పన్నులు విధించడమో చేసేవారు. ఆర్థిక వ్యవస్థ విస్తరించాలంటే ఈ రెండు మార్గాలే ఉన్నాయి. కాని, నయా ఉదారవాదం ఈ రెండు మార్గాలలో దేనినీ అనుమతించదు. నయా ఉదారవాద శకంలో పెత్తనం చెలాయిస్తున్న అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అటు ద్రవ్య లోటునూ పెంచడానికి అనుమతించదు. ఇటు ధనికుల మీద అదనపు పన్నులు విధించడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈరోజు పెట్టుబడిదారీ వ్యవస్థ ముందున్న దారి మూసుకుపోయిందంటే అది నయా ఉదారవాదం వలన ఈ వ్యవస్థలో ఏర్పడిన మాంద్యం వల్లనే. అందువల్లే నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగిపోయింది. ఆ నిరుద్యోగాన్ని నివారించడం ఈ నయా ఉదారవాద చట్రం పరిధి లోపల సాధ్యపడదు. పోనీ, ఈ నయా ఉదారవాద చట్రాన్ని వదిలిపెట్టి పెట్టుబడిదారీ వ్యవస్థలోనే మరొక కొత్త దారి వెతుక్కుందామా అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతూ వున్నంత కాలం అది కూడా సాధ్యం కాదు. ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఎల్లలను దాటి స్వేచ్ఛగా పెట్టుబడి సంచరించడానికి ఎటువంటి ఆంక్షలను పెట్టినా, అందుకు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒప్పుకోదు.ఇలా పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు దారి మూసుకుపోయిన పరిస్థితిని చారిత్రిక నేపథ్యంలో చూడాలి. 19వ శతాబ్దంలో యూరప్ ఖండంలో పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా కాలం పాటు ఊపుగా ముందుకు పోయింది. దాదాపు మొదటి ప్రపంచ యుద్ధం జరిగేదాకా ఈ ఊపు కొనసాగింది. ఐతే ఈ వృద్ధి తక్కిన ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి, ముఖ్యంగా తమ ఆధీనంలో ఉన్న వలస దేశాల నుండి, వనరులను, ముడిసరుకులను ఎక్కువ భాగం ఉచితంగా దోచుకోవడం మీద ఆధారపడి నడిచింది. ఇంకా పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రవేశించని పూర్వ సమాజాలలోకి చొరబడి అక్కడి మార్కెట్లను కొల్లగొట్టే క్రమంలో పారిశ్రామిక పెట్టుబడి తొలుత బ్రిటన్ నుండి తక్కిన యూరప్ ఖండానికి, ఆ తర్వాత అక్కడి నుండి యూరోపియన్లు ఎక్కువగా వలసలు పోయి ఆక్రమించుకున్న కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా దేశాలకు పెట్టుబడిదారీ వ్యవస్థను విస్తరింపజేసింది. ఇలా దాదాపు ఒక శతాబ్దం పాటు కొనసాగిన పెట్టుబడిదారీ వృద్ధి తమ వలసల నుండి, అర్ధ వలస దేశాల నుండి ముడి సరుకుల ఎగుమతులు ఊడ్చిపెట్టుకు పోవడంతో, భారతదేశం, చైనా వంటి దేశాల మార్కెట్లు కుదించుకు పోవడంతో నిలిచిపోయింది. ఇలా బైటనుండి ముడి సరుకులను కొల్లగొట్టుకు రావడం, వెనుకబడిన దేశాల మార్కెట్లను ఆక్రమించుకోవడం మీద ఆధారపడి కొనసాగిన పెట్టుబడిదారీ అభివృద్ధి ఆ రెండు రకాల ప్రేరణలూ అంతరించిపోవడంతో మాంద్యంలో పడింది. రెండు ప్రపంచ యుద్ధాల నడిమి కాలంలో చాలా కాలంపాటు కొనసాగిన మహామాంద్యం దీనినే వ్యక్తం చేస్తుంది.రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు కొత్త ప్రేరణ లభించింది. అదే ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. దీనిమీద ఆధారపడి చాలా కాలం పాటు పెట్టుబడిదారీ వృద్ధి కొనసాగింది. దీనినే పెట్టుబడిదారీ దశ స్వర్ణయుగం" అని అభివర్ణిస్తారు. దాదాపు 1945 నుంచి 1980 దశకం దాకా కొనసాగిన ఈ వృద్ధి ఆ తర్వాత, నయా ఉదారవాద విధానాల ప్రవేశంతో ఇబ్బందుల్లో పడింది. ఈ నయా ఉదారవాద విధానాలు ఆర్థిక వ్యవస్థల్లో ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యాన్ని అంగీకరించవు. అందుచేత ప్రభుత్వ వ్యయం, ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ పరిమితులకు లోనవుతాయి. దాని ఫలితంగా ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ చవిచూస్తున్న సంకట స్థితి ఏర్పడింది. ఇప్పుడు నెలకొన్న మాంద్యం 1930ల నాటి మహా మాంద్యం అంత లోతైనది, గాఢమైనది కాదు గాని దానితో పోల్చగల పరిస్థితే ఇప్పుడు ఉంది. ఈ చిక్కు పరిస్థితి నుండి బైటపడే దారి ఇంకా ఎక్కడా కానరావడం లేదు. ఇక్కడ లెనిన్ చెప్పినది మనం దృష్టిలో ఉంచుకోవాలి. "పెట్టుబడిదారీ వ్యవస్థకు అసాధ్యం అన్నది ఏదీ ఉండదు" అని ఆయన చెప్పారు. అదే సమయంలో ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ చవిచూస్తున్న సంకట స్థితిని కూడా మనం తక్కువగా చూడకూడదు.ప్రస్తుత పరిస్థితి రెండు రకాలుగా వ్యక్తం ఔతోంది. మొదటిది: ప్రపంచవ్యాప్తంగా నయా ఫాసిజం ముందుకొస్తోంది. ఫాసిజం అనేది రెండు పునాదుల మీద ఆధారపడి పెరుగుతుంది. అత్యంత తీవ్రమైన నిర్బంధం ఒకటైతే, నిస్సహాయులుగా ఉండే ఏదో ఒక మైనారిటీ తరగతి ప్రజల పట్ల–అది మైనారిటీ మతానికి చెందినవారు కాని, మైనారిటీ తెగలకు చెందినవారు కాని–తీవ్ర ద్వేషాన్ని తక్కినవారిలో కలిగించడం రెండవది. ఇలా ద్వేషాన్ని నూరిపోయడం కోసం ఫాసిజం ఆ సమాజంలో అదివరకటి నుంచీ కొనసాగుతున్న హెచ్చుతగ్గులను ఉపయోగించుకుంటుంది. ఆ క్రమంలో తాను గత కాలపు వారసత్వాన్ని పరిరక్షించడానికి పాటుపడుతున్నానన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలగజేస్తుంది. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఫాసిజం అనేది పెట్టుబడిదారీ వ్యవస్థలో చాలా కాలం తర్వాత మొలకెత్తిన పెడధోరణి. అదేమీ ప్రాచీన కాలపు వారసత్వాన్ని ప్రతిబింబించదు. మెజారిటీ ప్రజల్లో మైనారిటీ ప్రజల పట్ల అది కలిగించే విద్వేష భావన అప్రయత్నంగా ఆ ప్రజల్లోనుండి తలెత్తినది కానే కాదు.

# ప్రజా సంక్షేమ చట్టాలకు పాతర




నేటితో ముగియనున్న పార్లమెంట్ సమావేశాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా కార్మిక, కర్షక వ్యతిరేక బిల్లులను ఆమోదించారు. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలి నాటి నుండి అత్యంత దూకుడుగా కార్పొరేట్ అనుకూల, మతతత్వ ఎజెండా అమలు చేయడమే లక్ష్యంగా సాగాయి. బీహార్ ఫలితాల ఊపుతో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేసింది. ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా ఎంతోకొంత సంక్షేమానికి తోడ్పడేవి. వందేళ్ల పైబడి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం స్థాయికి దిగజార్చారు. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం ఇంత బరితెగింపుగా నిర్ణయాలు తీసుకోవడానికి రెండు అంశాలు దానికి తోడ్పడుతున్నాయి. మొదటిది, ప్రజలను పక్కదారి పట్టించగలిగే మతతత్వం. రెండు, తాను ఏ నిర్ణయాలు చేసినా ప్రశ్నించకుండా బలపరచే మిత్ర పార్టీల మద్దతు.దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–సర్)పై ప్రభుత్వం దాగుడుమూతలు ఆడింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనను పట్టించుకోలేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుంది. ఈ అంశాలపై చర్చ జరగకుండా తనకున్న సంఖ్యా బలంతో బిజెపి సభను అడ్డుకుంది.పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను కేంద్రం విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటి? దాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా, ఆసియా ఖండంలో ఏ దేశ కరెన్సీ లేని విధంగా డాలర్ విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకు కూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. తమ మతతత్వ ఎజెండాకు అనుగుణంగా 150 ఏళ్లనాటి వందేమాతరం గీతంపై చర్చ లేవదీసి ఈ ముసుగులో ప్రజా వ్యతిరేక బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించుకున్నారు.స్వాతంత్ర్యోద్యమంలో ఆ తర్వాత కార్మికవర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్దాక్షిణ్యంగా నాలుగు కోడ్‌లుగా మార్చివేశారు. కార్మికులను సులభంగా దోపిడీ చేసే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఈ కోడ్‌లు తెచ్చారు. కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టిన కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయి.2005లో ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి–జి ఆర్ఎవమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. 2020–21లో రూ.1,11,170.86 కోట్లు, 2021–22లో రూ.98,467.84, 2022–23లో రూ.90,810.99, 2023–24లో రూ.70,000, 2024–25లో రూ.86,000 కోట్లు కేటాయించారు. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలి? ఇదికాక బ్యాంకుల్లో తీసుకున్న మరో 10 లక్షల కోట్లు చెల్లించకుండా మొండి బకాయిలుగా మార్చి బ్యాంకులను దివాళా తీయించడాన్ని ఏమనాలి

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
శనివారం,డిసెంబర్20,2025



# హైదరాబాద్‌లో రకుల్ ప్రీత్.. రీఎంట్రీపై ఆసక్తికర వ్యాఖ్యలు

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, తాను మళ్లీ తెలుగు సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నానని, 'బాహుబలి' వంటి గొప్ప చిత్రంలో నటించడం తన కల అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని పంజాగుట్టలో ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ కడాలి చక్రవర్తి (చక్రి) కొత్తగా ఏర్పాటు చేసిన "సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో %డ% అకాడమీ"ని రకుల్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు."నాకు తొలి విజయాన్ని అందించింది తెలుగు సినిమానే. ఇక్కడి ప్రేక్షకులు నన్ను ఎంతో ఆదరించారు. ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాలు చేయకపోవడంతో అందరినీ చాలా మిస్ అవుతున్నాను. మంచి కథ దొరికితే తప్పకుండా నటిస్తాను. నా అభిమానులంతా నా కోసం ప్రార్థించండి" అని రకుల్ కోరారు. హైదరాబాద్‌లో ఉండి షూటింగ్ చేయాలనే కోరిక బలంగా ఉందని, ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నానని ఆమె వెల్లడించారు.

# డెకాయిట్ హైబ్రిడ్ సినిమా



అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్'. షానియల్ డియో దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ లవ్, యాక్షన్ డ్రామా లో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. 2026, మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాను న్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. "ఇది చాలా పెద్ద సినిమా. రెండు భాషల్లో తీశాం. ఇది ప్రాపర్ తెలుగు, హిందీ సినిమా. ఒక తెలుగోడు ఒక హిందీ వోడు కలిసి చేసిన సినిమా.నేను షానియల్ కలిసి రాశాం. మేమిద్దరం యూఎస్‌లో పెరిగాం. తను మన కల్చర్ అర్థం చేసుకొని నేను తన కల్చర్ అర్థం చేసుకుని ఒక హైబ్రిడ్ సినిమా చేశాం. ఈ సినిమా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో వచ్చిందంటే కారణం సుప్రియ" అన్నారు.హీరోయిన్ మృణాల్ మాట్లాడుతూ.. "ఈ సినిమా నా మనసుకు చాలా దగ్గరయింది. నా హార్ట్ అండ్ సోల్ పెట్టాను. నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. శేష్ నా మోస్ట్ ఫేవరెట్. తను ట్రూ జెంటిల్మేన్" అని తెలిపింది. 'సుప్రియ లేకపోతే ఈ ప్రాజెక్టు సాధ్యమయ్యే ది కాదు. తను భయం లేని ప్రొడ్యూసర్. సినిమాకు కావలసిన చాలా ఫ్రీడమ్ ఇచ్చారు' అని డైరెక్టర్ షానియల్ డియో చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనురాగ్ కశ్యప్, ఎడిటర్ పవన్ కళ్యాణ్ మాట్లాడారు.




## ఛాంపియన్..మగధీర అంతటి హిట్ కావాలి

స్వప్న సినిమాస్ ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం 'ఛాంపియన్'. రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్‌గా దర్శకుడు ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు చీఫ్‌గెస్ట్‌గా విచ్చేసిన హీరో రామ్‌చరణ్ మాట్లాడుతూ.. "వైజ యంతి పేరు ఉంటే చాలు బ్లాక్‌బస్టర్స్ వస్తాయి.రోషన్‌కు సక్సెస్ రావాలని కోరుకుంటున్నా. హాలీవుడ్ యూరోపియన్ యాక్షన్ హీరో లా ఉన్నాడు. చాలా మంచి మనసున్నవారు శ్రీకాంత్, ఊహ. రోషన్‌కి వాళ్ల అందమే వచ్చింది. ఈ 'ఛాంపియన్' నా 'మగధీర' అంతటి హిట్ కావాలి. అనస్వర ఫేస్ చాలా కళగా ఉంది. మలయాళీ అయినా తెలుగు నేర్చుకుని డబ్బింగ్ చెప్పింది. తప్పకుండా చాలా మంచి అవకాశాలు వస్తాయి" అన్నారు.హీరో రోషన్ మాట్లా డుతూ.. "తను ఈ ఈవెంట్‌కు వస్తే నా ఐడెంటిటీ ఉండదని మా నాన్న అన్నారు. కానీ నాన్నా.. నీ ఐడెంటిటీనే నా ఐడెంటిటీ. చరణ్ అన్న రాకతో మా అందరిలో కొత్త జోష్ వచ్చింది. ఇది మైఖేల్ గాడి కథ, ప్రతి ఊరికి ఒక చరిత్ర ఉంటుంది.ఇది మన తెలుగు వాళ్ల చరిత్ర. బైరాన్‌పల్లి చరిత్ర. ఆ గ్రామంలో ఉండే వీరుల చరిత్ర" అని చెప్పారు. అనస్వర రాజన్ మాట్లాడుతూ.. "నేను రామ్‌చరణ్‌కి పెద్ద ఫ్యాన్‌ని. ఆయన మా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది" అని తెలిపింది. డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ.. "సప్న సంకల్పం రోషన్ నమ్మకంతోనే ఈ సినిమా మీ ముందుకు వస్తుంది" అని తెలిపారు. నాగ్‌అశ్విన్, అశ్విని దత్, నటుడు శ్రీకాంత్, మూవీ యూనిట్ పాల్గొన్నారు.

# లులూ మాల్ ఘటన తర్వాత హాట్ టాపిక్‌గా మారిన నిధి..



నిధి అగర్వాల్%ా% గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది.నిధి అగర్వాల్%ా% గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.

Owner, Editor & Published by: Mahammed khaja fasihuddin published at h no Amjad doula bagh Kala pathar Hyderabad and printed at daira eletric press Raheem complex c hazar hyderabad, Telangana, Rni no aptel/2011/40249, editor Mohammed Khaja fasuddin, email:royalpost @gmail.com, Mobile no: 9014568060